A **Cipla** INITIATIVE

breathefree

# టఫీస్

పోదాం పదండీ, ట..ట్ట...డా!!!

భారతదేశంలోని పిల్లల వైద్యులతో కలిసి రూపొందించబడింది

# మాయమైన ట్రోఫీ కేసు!

## రహస్యం నెం.3




గమనిక: ఈ కథ ఊహాజనిత సందర్భాన్ని ఆధారంగా చేసుకుని చిత్రీకరించబడింది. ఇక్కడ సూచించబడిన పాత్రలు వివరాలు పూర్తిగా కల్పితం. ఇది కేవలం సోదాహరణగా చూపించేందుకు మాత్రమే, అసలు రోగికి సంబంధించినది కాదు.

# టఫీస్ ని కలవండి

టఫీస్ అనేది పిల్లలలో మెరుగైన శ్వాసకోశ సంరక్షణను ప్రోత్సహించడం కోసం తీసుకున్న చొరవ చర్య. ఉబ్బసం వంటి దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులతో జీవిస్తున్న పిల్లలను వారి పరిస్థితి కంటే పైకి ఎదగడానికి ప్రేరేపించడం ద్వారా, అలా చేయడంలో వారి తల్లిదండ్రుల్ని వారికి సహాయం చేసేలా వారిని ప్రోత్సహించడం ద్వారా – ఆస్తమా ఉన్న పిల్లలు వారి పూర్తి సామర్థ్యాన్ని వినియోగించనీయకుండా అడ్డుపడే ఆటంకాల్ని నివారించి కొత్త ప్రపంచాన్ని సృష్టించేందుకు టఫీస్ కట్టుబడి ఉంది.

కాబట్టి బలంగా ఉండటం, సులభంగా శ్వాసించడం ట-ట్ట-డా జీవితాన్ని గడపడం ఇక్కడ ఉంది!




ఆస్తమాతో జీవిస్తున్న 8 ఏళ్ల విక్కీని చూడండి, వీడికి విపరీతమైన కల్పనా శక్తి ఉంది, పైగా డిటెక్టివ్ నవలల పట్ల మక్కువ ఎక్కువ! వీడు విలాస్‌పూర్‌లో ఉంటాడు. విక్కీకి జాసూస్ తలాష్ లాగా ప్రపంచంలోనే అత్యుత్తమ డిటెక్టివ్ కావాలని కలలు కంటుంటాడు. కానీ విక్కీకి ఒకే ఒక్క అవాంతరం ఉంది – తను బాగా అలసిపోయినప్పుడూ, ఒత్తిడికి గురైనప్పుడూ లేదా ఆస్తమా అటాక్ గురించి ఆందోళన చెందుతున్నప్పుడు, కేసులను పరిష్కరించడంపై దృష్టి పెట్టడం అతనికి కష్టమవుతుంది. అదృష్టవశాత్తూ అతని సహచరులు, అతని స్నేహితుడు మిస్టర్ పఫ్ఫీ సహాయంతో వాడు 'టఫ్' గా ఎలా ఉండాలో తిరిగి ట్రాక్‌లోకి ఎలా రావాలో తెలుసు!




ఇదిగో, ఇదే మినీ. తను విక్కీ చెల్లి, 5 ఏళ్లు. భలే తెలివైంది, చురుకైంది. రహస్యాలు కనిపెట్టడంలో తన అన్నకి ఎప్పుడూ సహాయం చేయాలని ఆరాటపడుతుంది. వయసులో చిన్నదైనప్పటికీ, మినీ చాలా ధైర్యస్థురాలు. వికీని కూడా నిర్భయంగా, బలంగా ఉండమని ప్రేరేపిస్తుంది. వాళ్లిద్దరూ కలిసి అనేక కష్టతరమైన కేసులను తీసుకుని, ఉత్కంఠభరితమైన సాహసాలను చేస్తారు.




ఇదిగో, వీడి పేరు గుల్లూ. విక్కీకి పెద్ద స్నేహితుడు, బలంగా ఉంటాడు, కాకపోతే, ఒక్కోసారి చికాకు పెడతాడనుకోండి. రహస్యాలను ఛేదించడంలో విక్కీ, మినీలతో కలిసి సాహస కృత్యాలు చేయడానికి గుల్లూకి బాగా ఇష్టం. కొన్నిసార్లు వాడు చేసే వికృత చేష్టలు జట్టును బాగా ఇబ్బందుల్లోకి తోసేస్తుంది. కానీ అతని బలం ఆపదల్ని తప్పిస్తుంది.





విక్కీకి విశ్వసనీయంగా ఉండే మరో నేస్తం మిస్టర్ పఫ్ఫీని చూడండి. ఈ పాకెట్-సైజ్ పవర్‌హౌస్ ఎల్లప్పుడూ విక్కీ పక్కనే ఉంటాడు. విక్కీకి అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని అందిస్తూ ఉంటాడు. ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంచుతాడు. విక్కీ బృందంలో మిస్టర్ పఫ్ఫీతో ట-ట్ట-డా లా లైఫ్ ని ఆనందించకుండా ఆపగలిగే శక్తేదీ లేదు.




QR కోడ్‌ని స్కాన్ చేయండి టఫీస్ ఇ-కామిక్ పుస్తకాన్ని డౌన్‌లోడ్ చేయండి


మరింత సమాచారం కోసం, దయచేసి సందర్శించండి: www.breathefree.com/tuffies

# మాయమైన ట్రోఫీ కేసు!


విలాస్‌పూర్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం తొలిరోజుపాఠశాల జాతీయ గీతం ఆలపించడంతో సందడి వాతావరణం నెలకొంది.
ANNUAL DAY
రాజ్, సమీర్ గొడవ పడుతున్నారు.
ఢడ్!!
రాజ్, సమీర్ వైపు చురుగ్గా చూసి వెళ్లిపోతాడు.
సమీర్? నువ్వు బాగున్నావా?
ఎప్పటిలాగే, రాజ్ నన్ను మళ్లీ వేధిస్తున్నాడు
నువ్వు ముందు ప్రిన్సిపాల్ దగ్గరకి దీని గురించి ఫిర్యాదు చేయొచ్చు గదా?
హు...రాజ్ ఏదో ఒకరోజు పాఠం నేర్చుకుంటాడు!
ఈవెంట్ రెండవ రోజున, ముగ్గురూ తమ కెప్టెన్ అర్జున్ ఆందోళనగా ఉండడం దేని కోసమో వెతకడం గమనించారు. వాళ్లు అతన్ని సమీపించారు.
అరెరే!
ఎక్కడ పోయిందది?


ఏమైంది అర్జున్,
ఏం పోయింది?
రేస్ ట్రోఫీ! అది నాకు దొరకడం లేదు. దానికి నేనే బాధ్యుడిని.
జిమ్ టీచర్‌కి తెలిస్తే, నేను నా కెప్టెన్సీని కోల్పోయే అవకాశం ఉంది!
బాధపడకు అర్జున్. మేము నీకు సహాయం చేస్తాము.
నిజమే! ఆ మెరిసే ట్రోఫీ లేకుండా రేసు పూర్తి కాదు.
మనం దీన్ని 'మాయమైన ట్రోఫీ' కేసు అని పిలుద్దాం.
విక్కీ ఇక్కడ ఉండగా భయమెందుకు దండగ!
స్కూల్ గ్రౌండ్‌లో.
భయ్యా, ఎలాంటి ఆధారాలు లేకుండా ట్రోఫీని ఎలా కనిపెడతాం?
మనం CCTV ఫుటేజీని చెక్ చేయాలి, అక్కడ కొన్ని ఆధారాలు కనిపెట్టొచ్చు.
టు-ట్టు-డా వెళ్దాం!


పాఠశాల CCTV నిఘా గదిలో.
చూడండి! అందరూ గీతంతో బిజీబిజీగా ఉండగా, ఆకుపచ్చ జాకెట్ పర్పుల్ క్యాప్‌లో ఉన్న ఆ కుర్రాడు ట్రోఫీతో దొంగచాటుగా బయటికి వస్తున్నాడు!
హు...ఈ పర్పుల్ క్యాప్ బాగా తెలిసిందే.
విక్కీ, ఇది ఖచ్చితంగా రాజ్‌దేరా.
అస్తమానూ వాడు ఈ పర్పుల్ క్యాప్ పెట్టుకుని తిరుగుతుంటాడు రా.
ఇది రాజ్ పనే, సందేహం లేదు, భయ్యా. వాడు ట్రోఫీ ఎలా అయినా కొట్టేయాలని చూస్తున్నాడు!
మినీ గుల్లూ వెళ్లిపోయాక తర్వాత విక్కీ మరోసారి CCTVని చూస్తున్నాడు.
హు... ఇక్కడ మరొకటి ఏదో ఉండాలి కదా.
స్కూల్ గ్రౌండ్‌లో.
ఇదిగో ఫస్..ఫస్. వాడు రేసులో ఎప్పుడైనా గెలుస్తాడా అని సందేహం నాకు!
చూడు, వాడు త్వరలోనే నిన్ను రేసులో ఓడించేస్తాడు.
బాగుంది! నీ యుద్ధాల్ని నీ చెల్లెలితో చేయించు.
నీకు ఇన్హేలర్ ఎప్పుడూ అవసరమా?
నేను దాన్ని ఉపయోగిస్తే, నేను వేగంగా పరిగెత్తి రాజ్‌ని కొట్టగలనా?
లేదు, అది అలా పని చేయదు. నా ఇన్‌హేలర్ వేగంగా పరిగెత్తడానికి కాదు.
సడన్‌గా వచ్చే ఆయాసాన్ని నివారించడానికీ, అలాగే నా ఆస్తమాను మేనేజ్ చేయడానికీ మా డాక్టర్ చెప్పినట్టు దీన్ని ఉపయోగిస్తాను.


రేసుకు 1 గంట ముందు.
విక్కీ నేను చాలా అలసిపోయాను... బాగా ఆకలిగానూ ఉంది. మాకు ఇంకా ట్రోఫీ దొరకలేదు.
గర్
అవును భయ్యా, ఓ గంటలో రేసు మొదలవుతుంది.
ఏం చేద్దాం?
ఆలోచన!
మనం రాజ్ లాకర్‌ని గానీ చెక్ చేస్తే అంతా బయటపడి పోతుందనిపిస్తోంది.
మీరిద్దరూ లాకర్ రూమ్‌కి వెళ్లండి. నేను మీ ఇద్దరినీ కాసేపట్లో కలుస్తాను.
అప్పుడే...
కొత్త కేసు. ఎలా నడుస్తోంది?
ఫూఫ్!
రాజ్ ఆటపట్టిస్తుంటాడు, కానీ వాడు తన ఇమేజ్ గురించి చాలా శ్రద్ధ తీసుకుంటాడు.
వాడు ఒక స్టార్ అథ్లెట్. ఎల్లప్పుడూ రేసులో గెలుస్తాడు. అందువల్ల, వాడు ట్రోఫీని ఎందుకు దొంగిలిస్తాడు? నేను ఈ పజిల్‌లో ఎక్కడో ఏదో ఒక కీ పాయింట్ వదిలేశానేమో అనిపిస్తుంది.
హాయిగా, ప్రశాంతంగా ఉండు. ఏదైనా చాలా స్పష్టంగా కనిపించినప్పుడు మాత్రమే అది ఖచ్చితమైందని నిర్ధారించుకో.
నీకు మన మంత్రం గుర్తుందా?
ఊపిరి పీల్చుకోవాలి. పది లెక్కబెట్టాలి, ఊపిరి వదలాలి, దాంతోబాటే సందేహాన్ని వదిలేయాలి.


ఆహ్!
నాకిప్పుడు అర్థమైంది.
ఇలా జరిగి ఉంటుంది.
లాకర్ గదిలో.
రాజ్, ఇది నీ లాకర్‌లో దొరికింది.
ట్రోఫీ ఎందుకు దొంగతనం చేశావు!
వాణ్ణి ప్రిన్సిపల్ ఆఫీసుకి తీసుకెళ్దాం. వాడు సస్పెండ్ కావాలి.
ఏంటి? నేనెందుకు దొంగతనం చేస్తాను?
ఈ ట్రోఫీని ఎలాగూ నేనే గెలుచుకుంటాను.
ఆగాగు! నీ పర్పల్ రంగు టోపీ, ఆకుపచ్చ జాకెట్ ఎక్కడున్నాయ్?
కొన్ని రోజుల క్రితం ప్రాక్టీస్ చేస్తున్న టైమ్ లో నా టోపీ పోయింది.
పైగా నాకు గ్రీన్ జాకెట్టే లేదు. నాకు గ్రీన్ కలర్ అస్సలు నచ్చదు.
ఆహ్!
సమీర్, నీ దగ్గర ఆకుపచ్చ జాకెట్ లేదా?


ఆఆ..అర్..నువ్వు నా మీద..నింద వేయడానికి ప్రయత్నిస్తున్నావా.
వి..వి....విక్కీ, నిన్ను డిటెక్టివ్‌ని చేసింది ఎవరు?
సమీర్, నువ్వేమీ అనుకోకపోతే నీ లాకర్ తెరవగలవా?
ఏంటి? నా లాకర్ ఎందుకు?
అందులో ఏమీ లేదు.
వాళ్లు వాడి లాకర్ తెరిచి, వాడి పుస్తకాలు, బ్యాగ్‌తో బాటు ఒక ఆకుపచ్చ జాకెట్నీ, టోపీనీ కనిపెట్టారు.
సమీర్, ఇది చేసింది నువ్వా!!!!!!
నేను మళ్ళీ సిసిటివిని చెక్ చేసాను; నువ్వు ఉదయం అసెంబ్లీలో లేవు. అప్పుడే నాకు అనుమానం వచ్చింది.
ఫ్లాష్‌బ్యాక్!
రాజ్, మిగతా అంతా అక్కడ ఉన్నారు. ట్రోఫీ తీసికెళ్లినవాడు అచ్చం సమీర్ లాగానే ఉన్నాడు.
నిన్న జరిగిన దానికి చాలా బాధపడ్డాను.
అందరినీ వేధిస్తున్నందుకు రాజ్‌ని శిక్షించాలి.
సమీర్, దొంగతనం చేశానని నా మీద నిందలు వేస్తున్నావా?
మినీ, నేను ట్రోఫీని తీసుకున్నానని ఎందుకు అనుకున్నావు?


నన్ను.. నన్ను.. నన్ను క్షమించు రాజ్.
సమీర్, నువ్వు చెప్పింది నిజమే, కానీ నువ్వు చేసింది చాలా తప్పు.
రాజ్ సిగ్గుపడుతున్నాడు.
రాజ్ ఈ సారికి నిన్ను వదిలేస్తున్నాను. నువ్వు మళ్లీ ఎవరినైనా ఏడిపించాలని చూశావో,
ఈసారి నిన్ను నేనే ప్రిన్సిపాల్ ఆఫీస్‌కి తీసుకెళ్తాను.
నన్ను క్షమించండి, రాజ్, మీరంతా కూడా. నేను ట్రోఫీని దొంగిలించాలని ఎప్పుడూ అనుకోలేదు.
నన్ను క్షమించండి. నేను నా తప్పును గ్రహించాను.
సర్లే, రాజ్, సమీర్, మనమంతా స్నేహితులం.
ఏయ్, వినండ్రా! రేసు సంగతేంటి?
రేసులో ఎవరు గెలుస్తారో చూద్దాం!!
కేసు సాల్వ్ చేశాం!



రేసింగ్ పోటీలో.
సమీర్ రాజ్‌ని రేసులో ఓడించి ట్రోఫీని గెలుచుకున్నాడు.
FINISH
హుర్రే!
సమీర్, నువ్వు రాజ్‌కి సరైన పాఠం నేర్పావని నేను అనుకుంటున్నాను.
అతనికి తగిన గుణపాఠం నేర్పడానికి ఇదే సరైన మార్గం; కానీ నువ్వు చేసిన విధానం తప్పు.
అవును, విక్కీ. నువ్వు చెప్పింది నిజమే!
నేను రేసులో ఓడిపోయాను.
తరువాత...
బాగా చేసారు విక్కీ! మీరు కేసును ఛేదించారు. దొంగిలించబడిన ట్రోఫీ వెనుక ఉన్న అసలు దొంగని కనుక్కున్నారు! పైగా, నువ్వు ఈ సంవత్సరం రేసులో నెగ్గావు కూడా! నేను నీ కంటే గొప్పవాడిని కాను!
ధన్యవాదాలు, పఫ్ఫీ! డాక్టర్ సలహా మేరకు నేను ఎప్పుడూ నా ఇన్‌హేలర్‌ని క్రమం తప్పకుండా ఉపయోగిస్తాను కాబట్టి నేను గెలవగలిగాను.
రహస్యాలను ఛేదించడం చాలా సంతోషం. అయితే అంతకన్నా మంచి విషయం ఏంటో తెలుసా? ఒకరిపట్ల మరొకరు దయగా ఉండడం. నిజమైన ట్రోఫీ స్నేహమే, ఇది ఏ జాతికన్నా లేదా రహస్యం కన్నా కూడా ఎంతో విలువైనది. మనమందరం జాలి చూపించడంలో మొనగాళ్లమే.
ముగింపు.

A Cipla INITIATIVE

breathe free

# TUFFIES

LET'S GO DHAN-TA-DAA!!!

## Calling all Super Parents!

Has your young champion conquered challenges with their unbeatable spirit?

**Get ready to inspire the world!**

Share your child's heroic tale of bravery and victory! Their story could be the lucky one to get featured in the Tuffies comic book, revealing how amazing heroes truly are!

### All you have to do is:

- Scan the QR code to register
- Fill in all the details
- Write your kid's story
- Accept the consent form

Join us in celebrating the unbeatable spirits of youngsters - Because every challenge they overcome adds a thrilling chapter to their incredible journey!

For further information on how to manage asthma and to know more about Tuffies, visit https://www.breathefree.com/tuffies/

breathefreeworld | Breathefree | @breathefreetv





DISCLAIMER: The content has been developed and designed by (I-realities Technology Private Limited) for Cipla Ltd. This information is for the purpose of awareness only, not intended nor implied to be a substitute for professional medical advice, diagnosis, or treatment. Please consult your doctor/ healthcare professional before starting any treatment/medicine/ inhaler. The CIPLA mark and logo are the sole intellectual property of Cipla Limited.

Note: The story depicted is based on hypothetical cases. Characters and details represented here is purely fictional and is for illustrative purposes only. Not for Actual patients. Do consult your doctor for more information regarding your condition.

SCAN QR CODE TO DOWNLOAD TUFFIES E-COMIC BOOK

# Cipla

# HELPING INDIA **BREATHEFREE***




Do consult your doctor for more information regarding your condition

Disclaimer: The content in this booklet has been developed and designed by (I-realities Technology Private Limited) for Cipla Ltd. Information in this literature is for the purpose of awareness only, not intended nor implied to be a substitute for professional medical advice, diagnosis, or treatment. Please consult your doctor/ healthcare professional before starting any treatment/medicine/ inhaler. Cipla makes every effort to provide information that is accurate and timely but makes no guarantee in this regard. Although great care has been taken in compiling and checking the information, the authors, agency, and its associates or agents, and sponsors shall not be responsible, or in any way liable for any errors, omissions or inaccuracies in this publication whether arising from negligence or otherwise, however, or for any consequences arising therefrom. No part of this may be reproduced, transmitted, or stored in any form or by any means either mechanically or electronically without prior permission. The CIPLA mark and logo are the sole intellectual property of Cipla Limited.

*Cipla helps patients with respiratory conditions breathe free by equipping them with a range of therapeutic solutions like inhalers, spacers, nebulizers, nasal sprays, and syrups.

SCAN TO LEARN
THE CORRECT INHALER TECHNIQUE WITH
breathe free Digital Educator